నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
18.01.2026

# సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ మణిరాం నాయక్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 17 :**

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ మణిరాం నాయక్ అన్నారు. శనివారం కంగ్టి మండలం రాజారాం తాండ గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ మేరకు మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమానికి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ఆయన అన్నారు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా అమలుచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఖీరునాయక్, పల్లవిపర్సురామ్ మాజీ ఎంపీటీసీ శాలిబాయి తనయుడు జీవన్ జాదవ్, రాంకిషన్, బాబూషింగ్, బలదేవ్, బ్యాంక్ మిత్ర గోపాల్, మీట్టు నాయక్, కిషన్, ఎశీ లీడర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు..!!

- చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాల అలవాటు అవసరం.
- ప్రమాదాల నివారణపై ఎస్సై ఉదయ్ కిరణ్ విద్యార్థులకు సూచనలు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 17 :**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సురక్షిత ప్రయాణం క్షేమంగా గమ్యానికి" అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 2026 రోడ్డు భద్రత కార్యక్రమం సందర్భంగా ఎన్టిపిసి ఎస్సై టీ. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ (టీటీఎస్) పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నియమాలను అలవాటు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే సమయంలో సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని, వేగ నియంత్రణ పాటించడంతో పాటు మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గ్రామ ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తూ బాధ్యతాయుత పౌరులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపకులు లెజెండ్ డాక్టర్ చీమ శ్రీనివాసరావు అనుమతితో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష మైబాద్ జిల్లా మానుకోటాలో మెయిన్ సెంటర్లో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో మైబాద్ జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు బానోద్ దేవేందర్ నాయక్ గాయకులు రచయిత మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు ఇచ్చినమేనీ పోస్టులో ఇచ్చిన వాగ్దానాలను వాగ్దానాలను అమలు చేయాలని కోరారు తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ ఆదేశానుసారం మేరకు మైబాద్ జిల్లా ఉద్యమకారుల రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం ప్రకటించడం అయినది తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైబాద్ జిల్లా కళాకారులు బానోత్ దుప్పి సింగ్ నాయక్ మాలోత్ హరి నాయక్ బాసంపెల్లి నరేష్ తేజ వస్ శంకర్ నాయక్ కొలిపాక సుధాకర్ నాగుల భాస్కర్ దండు గూడు దేవేందర్ మొదలగు కళాకారులు పాల్గొన్నారు.





# వీవీచేయి విడిచేసి కారెక్కుదామా?

# సొంత గూటి వైపు చూపు




**- బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన నేతల చర్చలు**
**- తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే అంతర్మథనం**
**- మాజీ ఎంపీ వర్గీయులనే ఉద్దేశంతో**
**- దూరం పెడుతున్న పరిస్థితి - అధికార పార్టీలోకి చేరితేప్రాధాన్యతో చేరిన బీఆర్ఎస్ నేతలకు ఝలక్?**
**- కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా నాయకులు బీఆర్ఎస్ వైపు చూపు చేరారు.**

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త**

రాష్ట్రంలో ఊహించని ఫలితాలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఏళ్ల తరబడి కారు పార్టీలో ఉన్న కొందరు నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా హస్తం గూటికి చేరారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకు లు ఉత్సాహంగా కాంగ్రెస్‌లో చేరారు. మొదట్లో బాగానే ఉన్నా రానురాను వారి పరిస్థితి కాలు కాలిన పిల్లిలా అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీలు మారిన నాయకుల పరిస్థితి ఎందుకు చేరాం? రా బాబూ! అన్నట్లు మారిందని జల్‌పల్లి సర్కిల్‌లో చర్చలు జరుగుతున్నాయి.

**అధికార పార్టీలోకి చేరితేప్రాధాన్యతో చేరిన బీఆర్ఎస్ నేతలకు ఝలక్?**

అధికార పార్టీలోకి చేరితే ఎంతో కొంత ప్రాధాన్యం వస్తుందని భావించిన బీఆర్ఎస్ నాయకులకు ఝలక్ తగులుతోంది. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలకు సైతం సమాచారం ఇవ్వడం లేదని, సరైన గౌరవం దక్కడం లేదన్న అసంతృప్తిలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన కొందరు నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన కార్యక్రమలో పాల్గొని ఎమ్మెల్యే చొరవతోనే నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని సభలో చెప్పుతుండటంతో కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎసకు మద్దతు తెలుపుతున్నారని మహేశ్వరం కాం గ్రెస్ ఇన్‌చార్జికు వీడియో రికార్డింగ్ పంపిస్తుండడంతో, కొందరు అయోమయానికి గురవుతున్నారు.

**మాజీ ఎంపీ వర్గీయులనే ఉద్దేశంతోదూరంగా పెడుతున్న పరిస్థితి**

గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసలో చేరిన కొందరికి ఎంపీ వర్గంమని పేరు ఉండటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు వీరిని దూరంగా పెడుతున్నట్లు సమాచారం. మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్న వారిని పట్టించుకోవడం లేదని, మాజీ ఎంపీ సైతం వీరిని పట్టించుకోకపోవడంతో తమ పరిస్థితి గోడమీది పిలిల్లా మారిందని, ఈ క్రమంలో దృఢమైన నిర్ణయం తీసుకోవాలని నాయకులు తమ అనుచరులతో చర్చించుకుంటున్నట్లు సమాచారం.

**కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా నాయకులు బీఆర్ఎస్ వైపు చూపు**

తెలంగాణలో ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీగా నాయకులు కార్యకర్త లు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. జల్‌పల్లి సర్కిల్ పరిధిలోని బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మళ్లీ తమ సొంత గూటికి చేరితే గౌరవం ఉంటుందని భావించి పావులు కదుపుతున్నారు. కారు వీడి కాంగ్రెక్‌లో చేరిన వారిని మళ్లీ స్థానిక ఎమ్మెల్యే కారెక్కనిస్తారా లేదా అనేది చర్చాంశనీయంగా మారింది.

# తుగ్లక్ పాలన్నిప్రజాక్షేత్రం లోఎండగడతం

# కేటీఆర్ నోట తుగ్లక్ సీఎం మాట










**- తుగ్లక్ సీఎం సికింద్రాబాద్ ఐడెంటిటీని శాశ్వతంగా లేకుండా చేస్తున్నాడు**
**- సికింద్రాబాద్‌ను మల్కాజ్ గిరిలో విలీనం చేసే ఆలోచన లో ప్రభుత్వం**
**- సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకుబీఆర్ఎస్ నేతల డిమాండ్**
**- ఈ క్రమంలోనే ఆ డిమాండ్ సాధనకు శాంతి ర్యాలీ చేపట్టిన బీఆర్ఎస్**
**- బీఆర్ఎస్ నేతలుచేపట్టిన శాంతి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు**
**- సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన కేటీఆర్**
**- తెలంగాణతల్లిలోబతుకమ్మ ను తీసేసి కాంగ్రెస్ తల్లిని పెట్టారు**
**- ఎమ్మెల్యేలుపార్టీ మారిన సాక్ష్యాలున్నా స్పీకర్ దృతరాష్టుడుగామారాడు**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

సికింద్రాబాద్‌ను మల్కాజ్ గిరి కార్పొరేషన్‌లో విలీనంచేసే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ డిమాండ్ సాధనకు శాంతి ర్యాలీ చేపట్టిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల తీరును ఖండించిన కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తుగ్లక్ ముఖ్యమంత్రి సికింద్రాబాద్ ఐడెంటిటీని శాశ్వతంగా లేకుండా చేస్తున్నాడని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసినందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు, రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని విమర్శించారు. తెలంగాణ తల్లిలో బతుకమ్మను తీసేసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని, తెలంగాణ రాజముద్ర మార్చారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో జంట నగరాల అస్తిత్వాన్ని తాము ఎన్నడూ ముట్టుకోలేదని కేటీఆర్ అన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలు చేసి ప్రజల వద్దకు పాలన తీసుకువెళ్లామని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలోని 24 సర్కిళ్లను 30 సర్కిళ్లు చేశామని, 4 జోన్లను 6 జోన్లుగా విస్తరించామని తెలిపారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడేందుకు స్థానిక ప్రజలు, పెద్దలు చేస్తున్న శాంతియుత నిరసన ర్యాలీలో తాము పాల్గొన్నామని, దానిని అడ్డుకున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే రాజ్యాంగ రక్షణ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కోర్టు అనుమతితో మరోసారి ర్యాలీ నిర్వహిస్తామని కేటీఆర్ అన్నారు. ఇక, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలలో ముగ్గురు మినహా మిగతా వారందరికీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చిట్ ఇవ్వడంపై కేటీఆర్ స్పందించారు. ఆయన దృతరాష్ట్రుడిగా మారిపోయారంటూ విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు కోటి సాక్ష్యాలు కనిపిస్తున్నా, కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు తనకు ఆధారాలేమీ కనబడలేదని మాట్లాడుతున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు.

# ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా!

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి, హైకోర్టు న్యాయవాది, డాక్టర్ కిషన్ మామిళ్ల లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను మరియు డైరీని శుక్రవారం పటాన్ చెరువు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఆవిష్కరిస్తూ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడారని అన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది, డాక్టర్ కిషన్ మామిళ్ల, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ఎన్నో ఏళ్లుగా పేరుకొని ఉన్నాయని అన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఒక సంగారెడ్డి, మెదక్ జిల్లాలలోనే వేల కొద్ది ఉద్యోగులు ఉన్నారని అన్నారు. ఉద్యోగుల పక్షపాతి అయిన స్థానిక శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి వెంటనే స్పందించి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గూడెంను కోరారు. నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో రామచంద్రపురం మండల శాఖ అధ్యక్షులు పి, రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు టి నాగభూషణం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ శర్మ, టి ఆర్ ప్రకాష్, మానయ్య, విఠలాచారి, శ్రీనివాస్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు ది పోచయ్య, కిషన్, సుధాకర్ రెడ్డి సి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

- ఆశావహులకు గుడ్ న్యూస్!మేయర్లు మున్సిపల్ చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు
- ఈ ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం
- ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల కేటాయింపు వివరాల నేపథ్యం

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త




తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి మేయర్, మున్సిపల్ చైర్మన్ పదవుల రిజర్వేషన్లను ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేసింది.

### ఈ ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

ఈసారి ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. రిజర్వేషన్లకు సంబంధించి వివరాలను ఇవాళ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ శ్రీదేవి అఫీషియల్‌గా ప్రకటించారు.

### ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల కేటాయింపు వివరాల నేపథ్యం

కార్పొరేషన్లలో రిజర్వేషన్లు ఒకటి ఎస్సీ, ఒకటి ఎస్టీ, 3 బీసీలకు కేటాయించారు. కొత్తగూడెం కార్పొరేషన్‌కు ఎస్సీకి రిజర్వ్ చేశారు. రామగుండం కార్పొరేషన్‌కు ఎస్సీ జనరల్, మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌కు బీసీ మహిళకు అవకాశం కల్పించారు. మంచిర్యాల కార్పొరేషన్‌కు బీసీ జనరల్, కరీంనగర్ కార్పొరేషన్‌కు బీసీ జనరల్ అభ్యర్థులకు కేటాయించారు. అదేవిధంగా 121 మున్సిపాలిటీల్లో 5 ఎస్టీ, 17 ఎస్సీ, 38 బీసీలకు అభ్యర్థులకు కేటాయించారు. జీహెచ్ఎంసీ కార్పొరేషన్‌తో పాటు ఖమ్మం, నల్లగొండ , నిజామాబాద్ కార్పొరేషన్లను జనరల్ మహిళకు, గ్రేటర్ వరంగల్ జనరల్ అభ్యర్థికి

# ప్రజాస్వామ్యం పరీక్షలో ఉన్న వేళ బాధ్యతాయుతపాలన,నైతికమీడియా అవసరం

- తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ - అధ్యక్షులు జితేందర్ రావు తనుగుల
- పాలన అనేది అధికారాన్ని వినియోగించడానికే కాదు- సమస్యల్ని అవగాహన చేసుకొని, సమర్థవంతమైన పరిష్కారాలు- మీడియా అనేది కేవలం వార్తలు చెప్పే వేదిక మాత్రమే కాదు - భారత ప్రజాస్వామ్యం నేడొక కీలక మలుపు వద్ద నిలబడ్డ పరిస్థితి



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

భారత ప్రజాస్వామ్యం ఈరోజు ఒక కీలక మలుపు వద్ద నిలబడి ఉంది. వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాలు, ఆర్థిక ఒత్తిళ్లు, సామాజిక మార్పులు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల మధ్య ప్రజల విశ్వాసమే ప్రజాస్వామ్యానికి అసలైన బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత పాలన వ్యవస్థలపై, మీడియాపై సమానంగా ఉంది.పాలన అనేది అధికారాన్ని వినియోగించడమే కాదు ప్రజల సమస్యలను అర్థం చేసుకొని, వాటికి సమర్థవంతమైన పరిష్కారాలు అందించడమే అసలు లక్ష్యం. ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక అంశాల్లో ఫలితాలు కనిపించినప్పుడే పాలనకు అర్థం ఉంటుంది. విధాన ప్రకటనలకే పరిమితం కాకుండా, అమలులో పారదర్శకత, సమానత్వం ఉండాలి.ఇప్పటి పౌరులు మరింత అవగాహనతో ఉన్నారు. ప్రశ్నించే స్వభావం పెరిగింది. అందుకే పాలకులు స్పందనాత్మకంగా కాకుండా ముందుచూపుతో కూడిన ప్రజాకేంద్ర పాలన వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, సంస్థాగత నైతికతను కాపాడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

### మీడియా అనేది కేవలం వార్తలు చెప్పే వేదిక మాత్రమే కాదు

ఈ నేపథ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. మీడియా అనేది కేవలం వార్తలు చెప్పే వేదిక మాత్రమే కాదు ప్రజల ఆలోచనలను మలిచే శక్తివంతమైన సాధనం. అయితే, సంచలనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, ధృవీకరణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం వంటి ధోరణులు జర్నలిజం విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. మీడి యా ప్రభుత్వానికి భజన చేసే వేదికగా కాకుండా, ప్రజల గొంతుగా మారాలి. అదే సమయంలో బాధ్యతాయుతంగా, సమ తూకంతో వ్యవహరించాలి. సత్యాన్వేషణే జర్నలిజం మూలసూత్రం. రాజకీయ లేదా వాణిజ్య ఒత్తిళ్లకు లొంగకుండా నిజాన్ని ప్రశ్నించే ధైర్యమే మీడియాకు ప్రాణం.భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. యువతకు విమర్శాత్మక ఆలోచన, పౌర అవగాహన లేకపోతే జనాభా ప్రయోజనం నిరాశగా మారే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య ప్రక్రియల్లో యువత భాగస్వామ్యం పెరిగినప్పుడే దేశం ముందుకు సాగుతుంది.బాధ్యతాయుత పాలన, నైతిక మీడియా, అవగాహన కలిగిన పౌరులుఈ మూడు నిలువ స్తంభాలపై నిలబడినప్పుడే భారత ప్రజాస్వామ్యం దీర్ఘకాలికంగా వికసిస్తుందన్నారు.

# ఆరోగ్య సిబ్బంది రోగులకు మెరుగైన సేవలు అందించాలి:సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

- ఆశ కార్యకర్తలకు చీరేల పంపిణీ

మునగాప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17:



మునగాల:ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది రోగులకు మెరుగైన సేవలను అందించాలని సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ అన్నారు, శనివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహించిన జనఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు గ్రామంలో రోగులకు వ్యాధుల పట్ల తగిన సూచనలు సలహాలు అందించేందుకుఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు అదేవిధంగా అన్ని రకాల మందులను అందుబాటులోఉంచుకోవాలని సూచించారు, అనంతరం సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉపసర్పంచ్, కాసర్ల వెంకట్, గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్,చేతులమీదుగా ఆశ కార్యకర్తలకు యూనిఫామ్ చీరేలను పంపిణీ చేయడం జరిగింది,ఈకార్యక్రమంలో వార్డ్ మెంబర్ వల్లోజు వసంత కుమార్, పలువురు వార్డ్ మెంబర్స్, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్ ఎన్నికల ముందు వేములవాడ బీజేపీ కి భారీ షాక్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు బోనాల శివ- సుమారు 150 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిన బోనాల శివ- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ బీజేపీ పార్టీకి మున్సిపల్ ఎన్నికల ముందు భారీ షాక్ తగిలింది బీజేపీ యూత్ నాయకులు వేములవాడ రాజన్న యూత్ అధ్యక్షుడు బోనాల శివ బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి సుమారు 150 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు.





# భారత కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు ఎంపిక అయిన యువ ఫౌండేషన్ అభ్యర్థులు

- దేశం కోసం పని చేయటం దేశ పౌరుడి మొదటి భాధ్యత ఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి గౌడ్
- దేశ సేవకు సైనికుల ను తయారు చేయటం సంతృప్తి ని ఇస్తుంది-కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది కేంద్ర బలగాలు అయిన సిఐఎస్ఎఫ్ కి వేములవాడ కి చెందిన రాహుల్, బోయినపల్లి కి చెందిన నిఖిల్ ఎస్ఎస్బి కి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ దేశ సేవ కు ముందుకు రావటం దేశ పౌరుని ప్రథమ కర్తవ్యం అని ఉద్యోగాలు పొందిన యువకులు చాలా కష్టపడి ఉద్యోగం పొందారు అని, యువతకు నా వంతు సహకారం అందిస్తూ దేశ సేవకోసం యువకులను తీర్చి దిద్దటం నాకు ఎంతో ఆనందం కలిగిస్తుంది అని భవిష్యత్తు లో మరికొంత మంది ని దేశ సేవకు పంపించి తల్లి తండ్రుల ఋణం మరియు దేశం ఋణం తీర్చుకుంటాను అని తెలిపారు.







# సోలాపూర్ మున్సిపాలిటీ లో మెరిసిన తెలంగాణ తేజం

- సోలాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో గెలిచిన తెలంగాణ బిడ్డ గుర్రం సత్యనారాయణ రామస్వామి

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



మహారాష్ట్ర లోని సోలాపూర్ లో నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన పద్మశాలి బిడ్డ బిజెపి అభ్యర్థిగా కార్పొరేటర్ గా గెలిచి అందరిని ఆశ్చర్యపరిచాడు. పల్లెర్ల గ్రామానికి చెందిన గుర్రం రామయ్య కుమారుడు సత్యనారాయణ వ్యాపార రీత్యా మహారాష్ట్ర రాష్ట్రంలోనూ సోలాపూర్ లో నివసిస్తున్నాడు. ఇటీవల జరిగిన సోలాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా 13 వ వార్డు కార్పొరేటర్ గా పోటీ చేశాడు. ఎన్నికలలో గుర్రం సత్యనారాయణ విజయం సాధించారు. పద్మశాలి కుటుంబానికి చెందిన ఈయన కుటుంబం మొత్తం వ్యాపారం నిమిత్తం షోలాపూర్ లో నివసిస్తూ ఉన్నారు. నిత్యం స్థానిక ప్రజలతో సఖ్యత తో ఉంటూ ఉండడం ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ ఉండడం ఇతని గెలుపు కు పునాది అయింది. స్వతహాగా దైవభక్తి ఉండడం సనాతన ధర్మంపై నిత్యం అనేక కార్యక్రమాలు నిర్వహించడం కూడా ఇది గెలుపుకు పునాదిగా మారింది. సోలాపూర్ నగరపాలిక ఎన్నికలలో ఇతనిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ నాయకత్వం స్థానిక 13 వ వార్డు అభ్యర్థిగా రంగంలో దింపింది. దాంతో ప్రజాసేవ పై స్పందించే సత్యనారాయణ ను ప్రజలు గెలిపించారు.



# కాలుష్య కోరల్లో నాగులపల్లి గ్రామం...!

- మురుగు నీటి వాసనతో ప్రజలు బెంబేలు..!
- విష వాయువు కలుషిత నీటితో మూగ జీవులు మృత్యువాత...!
- తరచూ రోగాల భారిన ప్రజలు!
- మురుకి నీటిని సేవించి మూగజీవాల మృత్యువాత...!
- శివాలయం దగ్గర పూజకు వెళ్లే భక్తులకు తీవ్రమైన దుర్వాసన...
- భూగర్భ జలాల్లోకి ఇంకిపోతున్న నీరు...!
- సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్న నాగుపలపల్లి గ్రామస్తులు.....

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్17/01/2026**



కాలుష్యకరల్లో మునిగిన నాగులపల్లి గ్రామం. మురుగు నీరుతో మృత్యువాత పడుతున్న మూగజీవాలు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోనీ నాగులపల్లి గ్రామం షాద్ నగర్ కు కూత వేటు దూరంలో ఉంది. నాగులపల్లి గ్రామానికి జనంపేట (ఫరూక్ నగర్) డ్రైనేజీ వాటర్ నాగులపల్లి దగ్గర వచ్చి చేరుతుంది దీనివల్ల దుర్గంతం వెదజల్లుతుంది పాడి పశువులకు మంచినీళ్లు బదులు మురుగు నీరు తాగే పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా నాగులపల్లి గ్రామ ప్రజలకు మురుగు నీరు వల్ల రహదారి వెంట వెళ్లడంతో దుర్వాసన రావడం ప్రయాణికులకు వాహనదారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పక్కనే శివాలయం వారం వారం పూజలకు వెళ్ళే భక్తులు ఆలయ ఆవరణంలో కంపు చెత్త చెదారం పొల్యూషన్ నీరు ఉండటం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామస్తులు పత్రిక ద్వారా అధికారులకు నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే నాధుడే లేదని ఇంత జరుగుతున్న అధికారులు కానీ! నాయకులు కానీ! ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు కాలుష్యం వల్ల అనేక వ్యాధుల వారిని పడాల్సిన పరిస్థితులు ఏర్పాటు తున్నాయి. మూగజీవాలు మురుగునీరు తాగడం వలన మృత్యువాత పడుతున్నాయి. దీని ద్వారా పాడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఇప్పటికైనా నాయకులు సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రామ ప్రభు స్వంత నిధులతో ఎం.ఎ నగర్ లో స్ట్రీట్ లైట్స్ వెలుగులు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం. ఎ నగర్ కాలనీలో గత వారం ముగ్గుల పోటీ సందర్భంగా కాలనీలో పర్యటించిన అట్టె పల్లి రామప్రభు స్థానికులు తమసమస్యలను విన్నవించుకున్నారు. గత ఏడాది కాలంగా కాలనీలో తగిన సంఖ్యలో స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల రాత్రి వేళ చీకటిలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. ఈ సమస్యను జీహెచ్ ఎంసీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసు కెళ్లినా ఎటువంటి స్పందన రాలేదని, కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు కూడా పది రోజులకే పనిచేయకపోవడం విచారకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల కాలనీలో పాములు, క్రిమి కీటకాల సంచారం పెరిగిందని, మహిళలు మరియు చిన్నపిల్లలు రాత్రి బయటకు రావడంలో భయాందోళనకు గురవుతున్నారని వివరించారు. స్థానికుల విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన అట్టేపల్లి రామప్రభు తన స్వంత నిధులతో కాలనీలో అవసరమైన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించారు. నిన్న స్ట్రీట్ లైట్లు వెలుగు



తున్న సందర్భంగా కాలనీ వాసులు రామప్రభును ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంకా కొన్ని ప్రాంతాల్లో అదనంగా స్ట్రీట్ లైట్లు అవసరమని స్థానికులు కోరగా, వాటి ని కూడా త్వరలో ఏర్పాటు చేయిస్తామని రామప్రభు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించిన ఆయన స్పందనకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల్లో నుంచే వచ్చిన నాయకుడిగా రామప్రభు కి మంచి ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.

# దోమల నివారణకు సొంత వాహనాలు సమకూర్చడం అభినందనీయం - కెటిఆర్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

దోమల నివారణకు సొంత నిధులతో వాహనాలు సమకూర్చడం అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దోమల నివారణ వాహనాలను తెలంగాణ భవన్ లో కేటీఆర్ పరిశీలించారు. ప్రభుత్వం, జిహెచ్ఎంసి అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టడం లో విఫలం కావడంతో స్వంత ఖర్చులతో దోమల నివారణ వాహనాలను కొనుగోలు చేసినట్లు నరేందర్ యాదవ్. తెలిపారు. ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని పొట్ట నరేందర్ యాదవ్ దోమల నివారణ కోసం తీసుకున్న చర్యలను అభినందించించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, బొబ్బా నవతారెడ్డి, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బోరుబావి మంజూరు కై కృషి

- కొలన్ హన్మంత్ రెడ్డి గారికి వినతి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

శ్రీరామ్ నగర్ పరిధిలోని రోడమెస్త్రి నగర్‌బి ఉన్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బోరుబావి మంజూరు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని చర్చి ప్రతినిధులు వినయపూర్వకంగా కోరారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో క్రమం తప్పకుండా ఆరాధన సేవలు, ప్రార్థన సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, అయితే ప్రస్తుతం చర్చి ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత నెలకొందని వారు వివరించారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రమై, చర్చి సభ్యులు మరియు సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బోరుబావి ఏర్పాటు చేయడం ద్వారా చర్చి యొక్క ప్రాథమిక నీటి అవసరాలు తీరడమే కాకుండా, సమీప ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 600 మందికి పైగా ప్రజలకు కూడా ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. వినతిని సానుకూలంగా స్వీకరించిన కొలన్ హన్మంత్ రెడ్డి గారు, సంబంధిత అధికారులతో చర్చించి బోరుబావి మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ. లాయక్, అజయ్, బి.ప్రేమ్ దాస్, ఎం.నూకరాజు, ఎం.సుకుమార్, ఆర్.శంకర్, ఆర్.శివరాజ్, మల్లికార్జున, సాల్మన్, ఏసు, దేవదాస్, మరియాల మహేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం...!!

- స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య.

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

ఇటీవల మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన సిద్దులూర్ చంద్రశేఖర్ (34 సం..) సోమాజిగూడ లోని ద డెక్కన్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్నా చేవెళ్ల శాసనసభ సభ్యులు కాలే యాదయ్య శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చంద్రశేఖర్ అతి చిన్న వయసులో మృతి చెందడం బాధాకరం అతని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం నింపారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే సహాయాన్ని కూడ అందే విధంగా చూస్తానని భరోసా కల్పించారు. చంద్రశేఖర్ ఇద్దరు చిన్నపిల్లలు చదువుకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బేగరి లింగం, మాజీ ఉపసర్పంచ్ బేగరి రవీందర్,వార్డు సభ్యులు రాంచంద్రయ్య, యాదమ్మ,అనంతమ్మ, సంతోష,మాజీ వార్డు మెంబర్లు చంద్రయ్య గౌడ్, నాయకులు బలరాం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ నేత కుమార్తె దమయంతి శృతి జన్మదిన వేడుకలు-పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జీహెచ్ఎంసీ లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి కుమార్తె ముద్దంగుల దమయంతి శృతి పుట్టినరోజు సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని తన స్వగృహం నందు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో మియాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, అడ్వైజర్ వీరమల్ల సంగీత వీరేందర్ గౌడ్ , శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఛైర్ పర్సన్ వుయ్యూరు శ్రీదేవి గౌడ్,వైస్ ఛైర్ పర్సన్ నల్ల హేమలత రెడ్డి, సభ్యులు వుయ్యూరు రాంబాబు , నల్ల సంజీవ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ పుట్టినరోజు వేడుకల సందర్భంగా నిరుపేదలకు, మున్సిపల్ కార్మికులకు దుస్తులు, చీరలు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షుడు మాదిరెడ్డి మోహన్ రెడ్డి, కూకట్ పల్లి 121 డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, హాఫీజ్ పేట్ డివిజన్ లేబర్ సెల్ అధ్యక్షుడు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు బ్రహ్మానందం నాగరాజు తదితరులు పాల్గొని ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేసినారు.



# మాదాపూర్ లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరైవ్ అలైవ్ కార్యక్రమంలో లో భాగంగా సైబరాబాద్ సీపీ ఆదేశాల మేరకు మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి 100 ఫీట్ రోడ్‌లోని పంచకట్టు హోటల్ సమీపంలో ఉన్న బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వాహన వినియోగదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "సురక్షితంగా ప్రయాణించి గమ్యానికి చేరుకోవడం" అనే ముఖ్య ఉద్దేశంతో వాహనదారులకు అవగాహన కల్పించబడింది. ప్రధానంగా క్రింది అంశాలపై వివరించబడింది. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడంమద్యం సేవించి వాహనం నడపకూడదనిరాంగ్ రూట్‌లో వాహనం నడపకుండా ఉండడంమైనర్లకు వాహనాలు అప్పగించకుండా ఉండడంనిర్లక్ష్యంగా వాహనం నడపకుండా ఉండడంమలుపులు, లైటింగ్ లేని ప్రదేశాల్లో నెమ్మదిగా వాహనం నడపడం ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడంఓవర్ లోడెడ్ వెహికిల్ ను నో ఎంట్రీ సమయంలో సిటీ లోకి రాకుండా ఉండడం ఈ అవగాహన కార్యక్రమంలో మాదాపూర్ డి ఐ శ్రీ విజయ్, ట్రాఫిక్ సీఐ శ్రీధర్ ల తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# గండిమైసమ్మ చౌరస్తా లో పోలీసుల అవగాహన కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు 2026భాగంగా గండిమైసమ్మ చౌరస్తా లో సాధారణ ప్రజలకు ఆటో డ్రైవర్ లు పాదచారులకు ట్రాఫిక్ రూల్స్ ,బ్లాక్ స్పాట్ ఆక్సిడెంట్స్ ఎలా జరుగుతాయి అనే దాని పైనా అవగాహన కార్యక్రమం ను జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో వాహన దారులు, పాదాచారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేష్ నాయక్, ట్రాఫిక్ డీసీపీ, రంజన్ రతన్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట రెడ్డి మరియు ట్రాఫిక్ సిబ్బంది, లా & ఆర్డర్ నుండి డి ఐ బాల్ రెడ్డి మరియు సిబ్బంది ట్రో ఆర్ టి వో నుండి త్రివేణి ట్రాన్స్ పోర్ట్ ఇన్స్పెక్టర్ , మరియు డ్రైవర్స్ & పబ్లిక్ నుండి 140 మంది హాజరు అయినారు.



# ఆటలు ఐక్యతకు చిహ్నాం క్రీడల ముగింపు సభలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు

## - కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల: మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు కొక్కిరేణి జిల్లాపరిషత్ హై స్కూల్ నందు, జరిగిన జిల్లాస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు మరియు ముగ్గుల పోటీలు శుక్రవారం అర్ధరాత్రి పూర్తికాగాఈసందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఎం మహిళ డివైఎఫ్ఐ వ్యవసాయ కార్మిక రైతుసంఘాల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ఈ ఆటలు నిర్వహించినట్లు ఆయనతెలిపారు,ఈక్రీడలు గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ఆయన అన్నారు గ్రామాల్లో క్రీడలు నిర్వహించడం వల్ల కులమత బేధాలు లేకుండా గ్రామప్రజలు ఐక్యంగా కలిసి మెలిసి ముందుకు సాగుతారని క్రీడలు ఐక్యతకు చిహ్నాం అని ఆయన అన్నారు గ్రామీణప్రాంతాల్లో రాజకీయాలకతీతంగా సిపిఎం పార్టీ క్రీడలను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు ఈ క్రీడల్లో మొదటి కబడ్డీ మొదటి బహుమతిగా కల్లూరు ద్వితీయ బహుమతిగా కొక్కిరేణి గెలుపొందినట్లు రాములు తెలిపారు,ఈయొక్క సభ సిపిఎం గ్రామశాఖకార్యదర్శి నందిగామ సైదులు, అధ్యక్షతన జరగగా సిపిఎం జిల్లానాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ దాసరి శ్రీను, సిపిఎం జిల్లాకమిటీసభ్యులు ఎం. ముత్యాలు, వట్టేపు సైదులు, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ గ్రామశాఖకార్యదర్శి ధరావత్ రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నూక రంగయ్య,మాలమహానాడు మహిళా రాష్ట్రకార్యదర్శి పాలపాటి సుమలత, సిపిఎం మండలకమిటీసభ్యులు రేఖ లింగయ్య,ఐద్వాజిల్లాకమిటీ సభ్యులు ములకలపల్లి ఝాన్సీ లక్ష్మి గ్రామ వార్డు నెంబర్ ముంత సైదులు,గ్రామమాజీసర్పంచ్ రావులపెంట వెంకన్న,గ్రామమాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం ఇంటూరు హుస్సేన్, గ్రామశాఖ అధ్యక్షులు డివైఎఫ్ఐ మామిడి పెద్ద గురుమూర్తి,నాయకులు మామిడి చిన్న గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు, రిటైర్డ్ టీచర్స్ పాటు నరసింహారావు,









పాటు శేషగిరిరావు,యాల్లవుల సైదులు, రావులపెంట శేషగిరి, దాసరి నరేష్, జాల వీరబాబు, కోటయ్య,గడ్డం సైదులు, పొన్నం బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనఆరోగ్య సమితి సమావేశం

- ఆశా కార్యకర్తలకు ఏకరూప సీరియల్ పంపిణీ చేసిన ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్- రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ఉపసర్పంచులకు సన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల:మండలపరిధిలోని రేపాల గ్రామంలోఈసమావేశం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీశైలం, అధ్యక్షతనజరిగింది. ఈసమావేశంలో నూతనంగా ఎన్నికైన రేపాల, నరసింహులగూడెం, సీతానగర్, సర్పంచులు, ఉపసర్పంచులు, పాల్గొన్నారు. వీరిని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు..ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, పాల్గొని గ్రామాలను ప్రగతిపథంలో నడిపించాలని నూతన పాలకవర్గానికి సూచనలు, సలహాలు ఇచ్చారు.అనంతరం వారిని సన్మానించడం జరిగింది.ఆరోగ్యకేంద్రంలో,వైద్యసేవలు జాస్ కమిటీ ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది..ఆశాకార్యకర్తలకు ఏకరూప చీరల పంపిణీ ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మరియు నూతన పాలకవర్గం చేతులమీదుగా అందజేయడం జరిగింది,ఈకార్యక్రమంలో రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ, ఉప సర్పంచి తుమ్మ సతీష్,సీతానగర్ సర్పంచ్ బాదావత్ వీరన్న నాయక్, ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య,నర్సింహులగూడెం సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య, ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, మాజీప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వైద్యసిబ్బంది హెల్త్ సూపర్వైజర్ జయమ్మ,





హెల్త్ అసిస్టెంట్ లింగం రామక్రిష్ణ, ఏ.ఎన్.యం. పద్మ, గ్రామపంచాయ తీకార్యదర్శి బ్రహ్మారెడ్డి,ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

- జీవితం చాలా విలువైనది.
- ప్రతి జీవన మరణానికి సార్థకత ఉండాలి.
- దేశ రక్షణలో చనిపోయేవారి కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారే ఎక్కువ.
- జాగ్రత్తగా వాహనాలు నడపాలి.
- అతివేగం, అజాగ్రత్త వల్ల అధిక ప్రమాదాలు.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**







సూర్యాపేట పట్టణ ఆర్టీసీ డిపో నందు జరిగిన డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సు నందు ప్రసంగించిన ఎస్పీ నరసింహా ఐపిఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవలనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు ల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం మహా ఉద్యమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లకు, లారి అసోషియేషన్ వారికి, టాక్సీ డ్రైవర్లకు, అంజనాపురి జంక్షన్, అంబేద్కర్ కాలనీ జంక్షన్ వినియోగదారులకు ఆర్టీసీ డిపో కార్యాలయం నందు నిర్వహించిన రోడ్డు భద్రత, అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమానికి ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై మాట్లాడారు. జీవితం చాలా విలువైనది, జీవనానికి మరణానికి సార్థకత ఉండాలి భారతదేశంలో దేశ రక్షణలో మరణించే వారికంటే రోడ్డు ప్రమాదాల బారిన మరణించే వారి సంఖ్య అధికంగా ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడి అర్ధంతరంగా మరణిస్తే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, తల్లిదండ్రులకు తోబుట్టువులు దుఃఖాన్ని మిగులుస్తున్నారని అన్నారు. అర్వపల్లి వద్ద జరిగిన కారు ప్రమాదాన్ని గుర్తు చేశారు. విధుల నిర్వహణలో పోలీసు సోదరులు రోడ్డు ప్రమాదాల బారినపడి చనిపోయిన సందర్భాలు గుర్తు చేశారు. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడంలో వాహన డ్రైవర్ల పాత్ర కీలకంగా వుంటుందని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన " అరైవ్.. అలైవ్" కార్యక్రమములో పౌరులు, ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు భాగస్వామ్యం కావాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలతో పాటు పాటించాల్సిన ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు చేయకూడని పనులపై ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆర్టీసీ ఉద్యోగులకు వివరించారు. దేశంలో ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందని, దీని కారణంతో ఎంతోమంది రోడ్డు ప్రమాదాల్లో అకాల మరణం పొందటం కారణంగా కొన్ని కుటుంబాలు రోడ్డు పడ్డాయని అన్నారు. నేటి యువత చెడు అలవాట్లు గురై బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లపై సూచిక బోర్డులను అనుసరించాలి, వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు, అతివేగంగా వెళ్ళవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని కోరారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆర్థోపెడిక్ డాక్టర్ కార్తీక్, ఎస్సైలు సాయిరాం ఏడుకొండలు మహేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మాస శివరాత్రిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శనివారం శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి గంగాదేవి శివుడు , చండీశ్వరుడు ఉత్సవ విగ్రహాలకు నూతన వస్త్రములు అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు నిర్వహించారు. అంతకుముందు మూల విరాట్ శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున దంపతులు స్వామివారి కళ్యాణాన్ని ఆసాంతం తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ మాట్లాడుతూ 2026 ఆంగ్ల సంవత్సరము నుండి ప్రతినెలా మాస శివరాత్రి రోజున ఉదయం 10 గంటలకు శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెళ్ళికాని యువతీ యువకులు ఈ కళ్యాణంలో పాల్గొన్నట్లయితే శీఘ్రముగా కళ్యాణము జరిగి ఒక ఇంటి వారు అవుతారని తెలిపారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు



కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు బేలిదే అశోక్, సహాయ కార్యదర్శిలు దేవరశెట్టి సోమయ్య, బజ్జురి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, మోదుగు లక్ష్మారెడ్డి, కర్నాటి సూర్య కళ, తెడ్ల పల్లవి, బచ్చు నీరజ, ప్రొద్దుటూరు విజయలక్ష్మి, మంత్రాల పద్మ, అర్చకులు అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# టీఈఈ1104 ఆధ్వర్యంలో డివిజనల్ ఇంజనీర్ కు క్యాలెండర్ డైరీ బహుకరణ

**దేవరకొండ నీలగిరి వార్త**

డివిజన్ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డివిజన్ ఇంజనీర్ బాల్య నాయక్ ని శనివారం ఇజుజు 1104 యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇజుజు 1104 2026 డైరీ బహుకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులుడివిజన్ కార్యదర్శి జైయపాల్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి ,రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వణిపాల్ , మరియు డివిజన్ ఉపాధ్యక్షులు యాదయ్య , మరియు డివిజన్ అదన కార్యదర్శి శ్రీనివాసులు , ట్రెజరర్ వెంకటేశ్వర్లు , అడ్వైజర్ బిక్షం , సీనియర్ నాయకులైన వెంకటపతి , మధు, శంకర్ నాయక్ , అత్తర్ హుస్సేన్ ,సబ్ డివిజన్ లీడర్లు, సెక్షన్ లీడర్లు కార్మికులు పాల్గొన్నారు.



# సిఆర్పిఎఫ్ లో నూతనంగా ఉద్యోగం పొందిన" గడ్డం నవీన్ ను అభినందించిన గ్రామ ప్రజలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన అతి పేదకుటుంబంలో పుట్టి సిఆర్పిఎఫ్,లో ఉద్యోగంపొందిన గడ్డం నవీన్, ను గ్రామప్రజలు అభినందించారు, పేద కుటుంబంలో పుట్టినప్పటికీ కష్టపడే చదువుకొని ఉద్యోగం పొందటం అభినందనీయమని వారన్నారు,ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ దాసరి శ్రీను, (బి ఎన్) కెవిపిఎస్ జిల్లానాయకులు నందిగామ సైదులు,మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, రేఖ లింగయ్య, డివైఎఫ్ఐ నాయకులు మామిడి చిన్న గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు,మామిడి చిన్న గురుమూర్తి, ఇంటూరు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# "నరసింహపురం గ్రామంలో హరితహారం నర్సరీమొక్కల పెంపకంపనులను"

- " ప్రారంభించిన గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ"

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల: మండల పరిధిలోని,నరసింహపురం గ్రామంలో హరితహారం నర్సరీ మొక్కల పెంపకం పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. నేడు మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో. హరితహారం లో భాగంగా 2025 -2026 సంవత్సరం మొక్కల పెంపకం,బ్యాగ్ ఫిల్లింగ్ పనులు ప్రారంభించిన గ్రామసర్పంచి డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ.ప్రభుత్వం చేపట్టే. పనులు, ప్రజలకు గ్రామాలకు ఉపయోగపడే, ఏపనినైనా పూర్తిస్థాయిలో.నిర్వహించి పూర్తి చేస్తామని.అలాగే.ప్రస్తుతం హరితహారంలో బాగంగా.నర్సరీ మొక్కల పెంపకానికి.శ్రీకారం చుట్టడం జరిగిందని, అలాగే ప్రతి ఒక్కరు తమపరిసరాలలో పండ్ల మొక్కలను పెంచుకోవాలని. ఉపాధిహామీ పథకానికి అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ తమబాధ్యతగా తీసుకొని సంరక్షించుకోవాలని అన్నారు,ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి.పచ్చిపాల వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ ముత్తయ్య,ఉపాధి కూలీలు వన సేవకురాలు మరియు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# రమావత్ పాండు పార్దివదేహానికి నివాళులు అర్పించిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ

**నీలగిరి వార్త / జనవరి 17/ మిర్యాలగూడ**

మిర్యాలగూడ టౌన్ ప్రకాష్ నగర్-9 వ వార్డుకు చెందిన ఎస్టి విభాగం నాయకులు రమావత్ బాలు తండ్రి అయిన రమావత్ పాండు అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్ధ ప్రకాష్ నగర్ కు చేరుకొని పాండు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. వారి వెంట ఆయిల వెంకన్న గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస రావు, మొండికత్తి లింగయ్య, రమావాత్ చంటి నాయక్, తెలుకుంట్ల శేఖర్, ఖాజా, దేశిరాం నాయక్, బావండ్ల పాండు తదితరులు ఉన్నారు.



## టీఈఈ 1104 యూనియన్ డైరీ ఆవిష్కరణ

- డైరీ ని ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ టీఈఈ 1104 యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ టీఈఈ1104 2026 డైరీ బహుకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు డివిజన్ కార్యదర్శి జైయపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి , మరియు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వణిపాల్ , మరియు డివిజన్ ఉపాధ్యక్షులు యాదయ్య , మరియు డివిజన్ అదన కార్యదర్శి శ్రీనివాసులు , ట్రెజరర్ వెంకటేశ్వర్లు , అడ్వైజర్ బిక్షం , సీనియర్ నాయకులైన వెంకటపతి , మధు , శంకర్ నాయక్ , అత్తరు హుస్సేన్ , సబ్ డివిజన్ లీడర్లు, సెక్షన్ లీడర్లు కార్మికులు పాల్గొన్నారు.



## నేలమర్రి సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో

- నూతన ఉద్యోగం సాధించిన కొలకపంగు
- విజయ్ కుమార్" కు ఘన సన్మానం సన్మానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**

మునగాల: మండల పరిధిలోని నేలమరి గ్రామానికి చెందిన కొలకపంగు విజయ్ కుమార్, ను, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ సిఐఎస్ఎఫ్ లో ఉద్యోగం సాధించినందుకు, నేలమర్రి సిపిఎం పార్టీగ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కన్వీనర్ బట్టుపల్లి ఉపేందర్, మరియు పిఎన్ఎం జిల్లాఅధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు, మాట్లాడుతూ, సిఐఎస్ఎఫ్ ఉద్యోగం సాధించిన, విజయ్ కుమార్, నేలమరి గ్రామంలో అనేకమంది యువకులకు ఆదర్శం అన్నారు అదేవిధంగా విజయకుమార్ ని ఆదర్శంగా తీసుకొని, భవిష్యత్తులో అనేకమంది యువకులు ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,బట్టుపల్లి సుందరయ్య, ఎస్.కె నభి సాబ్, రామాంజనేయులు, భాస్కర్ చారి, బి సురేందర్, బి రాందాసు, బి కిరణ్, ఆర్ నాగేశ్వరరావు, కే సుందరయ్య, బి సుందరయ్య నాయకులు గ్రామయువకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు 'మాతృదేవోభవ' ఆసరా దుప్పట్ల పంపిణీ

- చేసినసొసైటీ సభ్యులు కొండూరి మాధవి శ్రీనివాస్
- పేదలకు అండగా మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**




మునగాల:చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు మాతృదేవోభవ చారిటబుల్ సోసైటీ అండగా నిలిచింది. శనివారం చిల్లకల్లు సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వర స్వామిఆలయ ప్రాంగణంలో చలిలో వణుకుతున్న పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. సొసైటీ సభ్యులు, దాతలు కొండూరు మాధవి, శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సోసైటీ అధ్యక్షురాలు పబ్బా గీత దేవి, వెంకటేశ్వర్లు ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని, చలికాలంలో పేదల కష్టాలను గుర్తించి ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సభ్యులు ఓరుగంటి రమాదేవి, బొగ్గారపు రేఖ రామూర్తి, వంకాయల స్వాతి, గరినే కిరణ్మయి, శ్రీనివాస్, వంగవీటి సత్య, ముక్క సుశీల, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని శివ దీక్ష స్వాముల ప్రత్యేక పూజలు

**గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 17:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని ఆకాంక్షిస్తూ గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన శివదీక్ష స్వాములు గురు స్వామి వర్కాల అశోక్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా ఐనవోలు మల్లన్న స్వామి దేవాలయానికి కొద్ది దూరం పాదయాత్ర చేసి స్వామివారిని దర్శించుకుని స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ మల్లికార్జున స్వామి కి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.



## టిఆర్పి కార్యాలయం లో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

- రక్తదానం చేసిన టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని టీఆర్పీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వట్టె జానయ్య యాదవ్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధి కారం సాధించటం కోసమే టిఆర్పి ఏర్పడిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటిచేసి ఘన





విజయం సాధించారని, అలాగే ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు జనరల్ స్థానంలో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై శాసన మండలి లో నిరంతరము ప్రశ్నిస్తున్నారని బహుజనులకు అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడానికి అందరం ఐకమత్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- తొమ్మిది నెలలుగా నిరంతర సేవలు.. ఇకపై ప్రజా పోరాటాలకు సిద్ధం
- ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్: ఇరగదిండ్ల భాస్కర్

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, జనవరి 17:**

ప్రజా సమస్యలపరిష్కారం తో పాటు, ప్రాంతీయ అభివృద్ధి కోసం ప్రత్యక్షట పోరాటానికి సిద్ధమని ఇ .ఎల్ .వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది నెలలుగా, ఏప్రిల్ 14, 2025 అంబేద్కర్ జయంతి నుంచి జిల్లాలో విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ తరపున నిరంతర సామాజిక సేవలు అందిస్తున్నని తెలిపారు. కేవలం సేవా కార్యక్రమాలతోనే అన్ని సమస్యలు పరిష్కారం కావని, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా ఉండి సమస్యలు పరిష్కరించేందుకు చౌటుప్పల్లో త్వరలో ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇటీవల నాంపల్లి మండలం దామెర గ్రామాన్ని సందర్శించినప్పుడు అక్కడ గత పదేళ్లుగా దామెర గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నా, ఇంకా ఫ్లోరోసిస్ భూతం జిల్లాను వదలడం లేదన్నారు. నేటికీ ఫ్లోరోసిస్ నీటితోనే పంటలు పండుతున్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఎంతోమంది అర్హులైన వృద్ధులకు కనీసం పెన్షన్లు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం అండగా ఉంటానని తెలిపారు. మీ ఊరిలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కోసం అవసరమైతే అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడతానని, ఒకవేళ ప్రభుత్వం స్పందించని పక్షంలో ప్రజల తరపున పోరాటం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజల కోసం నేను ఎక్కడి దాకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. నా శక్తి మేరకు సమస్యలను పరిష్కరిస్తా లేని పక్షంలో ప్రభుత్వం నుండి సాధించుకునే వరకు పోరాడుదామని తెలిపారు.మన బతుకులు బాగుంటేనే, మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు.రాజకీయ పదవి ఉన్నా లేకున్నా,ఎప్పుడూ ప్రజల మధ్యే



ఉంటానని ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన నాయకులు ఐదేళ్ల పాటు వారి సొంత ప్రయోజనాల కోసం, వారి అభివృద్ధి కోసమే చూసుకుంటున్నారు తప్ప, ఓట్లేసిన ప్రజల కోసం ఏమీ చేయడం లేదని ఆరోపించారు.

# తాండూర్ మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఖరారు

- వార్డు అభ్యర్థుల ఎంపికపై అన్ని పార్టీల కసరత్తు






**తాండూరు, జనవరి 17 నీలగిరి వార్త:**

తాండూరు మున్సిపల్ ఎన్నికల కసరత్తు స్పీడ్ గా కొనసాగుతుంది. మున్సిపల్ చైర్మన్ బీసీ జనరల్ తో పాటు 36 వార్డుల గాను రిజర్వేషన్లు ఖరారు చేయడంతో అభ్యర్థులు ఎవరిని నిలబెట్టాలని ఆలోచనలో ఆయా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఇప్పటికే అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను ఒక్క వార్డులో ఇద్దరి చొప్పున ఎంపిక చేసి పెట్టుకున్నారు. రిజర్వేషన్లను బట్టి ఆయా వార్డులో ఎవరిని పోటీకి దించితే గెలుపు నాయాసంగా అవుతుందని భావించి ఆయా పార్టీల నాయకులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రచురించిన విషయం తెలిసింది. ఓటర్ జాబితాలో తప్పులతడకగా ఉందని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఉపయోగం లేకపో

| | | | | | |
|---|---|---|---|---|---|
| | TANDUR | | | | |
| CHAIRMAN | BC GENERAL | | | | |
| WARD NO | RESARVED | WARD NO | RESARVED | | |
| 1 | GENERAL (W) | 19 | SC | | |
| 2 | SC ( W) | 20 | GENERAL (W) | | |
| 3 | BC ( W) | 21 | BC-GENERAL | ST | 1 |
| 4 | GENERAL (W) | 22 | GENERAL | SC | 2 |
| 5 | BC ( W) | 23 | GENERAL | BC ( W) | 7 |
| 6 | GENERAL | 24 | GENERAL | BC | 8 |
| 7 | BC-GENERAL | 25 | GENERAL (W) | GENERAL | 8 |
| 8 | BC-GENERAL | 26 | BC ( W) | GENERAL (W) | 10 |
| 9 | BC ( W) | 27 | BC ( W) | | |
| 10 | BC-GENERAL | 28 | GENERAL | TOTAL | 36 |
| 11 | BC-GENERAL | 29 | BC-GENERAL | | |
| 12 | BC-GENERAL | 30 | GENERAL (W) | | |
| 13 | ST | 31 | BC-GENERAL | | |
| 14 | GENERAL (W) | 32 | GENERAL (W) | | |
| 15 | GENERAL | 33 | GENERAL | | |
| 16 | GENERAL (W) | 34 | BC ( W) | | |
| 17 | BC ( W) | 35 | GENERAL (W) | | |
| 18 | GENERAL | 36 | GENERAL (W) | | |

యింది. అదేవిధంగా ఒక వార్డ్ ఓటర్లు మరోవార్డులో డబుల్ డబుల్ గా ఉండటం, ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల పేర్లు, ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్ల పేర్లు తాండూర్ మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులలో ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఉపయోగం లేకపోయింది. అధికారులు మాత్రం ఎన్నికల ప్రక్రియను యధావిధిగా కొనసాగిస్తూ వచ్చారు. శనివారం రిజర్వేషన్లు ఖరారు చేయడంతో అన్ని పార్టీల నాయకులు బిజీ బిజీగా ఉన్నారు. పోటీకి సిద్ధంగా ఉన్న నాయకులు ఇప్పటికె వార్డుల్లో అనుకూలంగా ఉన్న ఓటర్లకు దావతులు ఇస్తున్నారు. ఒకటి రెండు రోజుల్లో ఏ వార్డులో ఎవరు పోటీ చేస్తారనేది తేలిపోతుంది.

# నా ఇమేజ్ ని డామేజ్ చేయడానికి కుట్ర చేస్తున్నారు

- గ్రామంలో నాతోపాటు బాగుపడిన వారు ఈరోజు నాపై కుట్రలు చేస్తున్నారు - గ్రామంలో జరిగిన ఘర్షణ నాకు ఎలాంటి సంబంధం లేదు
- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఆయన మాట్లాడుతూ మొన్న సంక్రాంతి రోజు జరిగిన ఘర్షణకు చించల్పేటలో జరిగిన ఘర్షణకు నాకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు గ్రామంలో కొందరు కలిసి వేరే నాయకుడు పైకి వెళ్లి గొడవకు దిగడంతో ఆ ఇంటి మహిళలు ఫోన్ చేయడంతో నేను వెళ్లి ఏం జరిగిందని హార తీయడం జరిగిందని పేర్కొన్నారు బ్యాగరి రాజు మా ఉప సర్పంచ్ మా అనుచరుడాలని చలువతో నేను తిట్టడం జరిగిందని పేర్కొన్నారు దానిని రాజకీయం చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు ఈ జగడాన్ని ఎవరు వసకొలుపుతున్నారు నాకు తెలుసని పేర్కొన్నారు గ్రామంలో చిచ్చులు పెట్టేది ఎవరో నాకు తెలుసని పేర్కొన్నారు అదేవిధంగా మా ఊరి వివాదానికి భీమ్ భరత్ కు ఏం సంబంధం అని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా నేను మామూలు ఇచ్చేవాడినని అది తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు నా గ్రామ అనుచరులని తిట్టింది వాస్తవమేనని కానీ అతను నా ఇంటి మనిషి లాగా అనుకోని కోపపడ్డాను కానీ దాన్ని ఇంత రాజకీయం చేసి నన్ను డామేజ్ చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు 40 సంవత్సరాలుగా ఎన్ని వడదడుగులు అనుభవించి నేను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఊరుకు 12 నుంచి 13 కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేశానని గ్రామంలో ప్రతి అభివృద్ధిని తీసుకొని వచ్చి గ్రామాన్ని సస్యశ్యామానంగా చేశానని పేర్కొన్నారు. గ్రామంలో చాలామంది నాకు ఎదురుగా తిరుగుతున్న వాళ్లు అందరూ నాతో ఉండి అన్ని విధాలుగా బాగుపడిన వారిని పేర్కొన్నారు. చిల్లర మల్లరా రాజకీయాలు చేసి ఏదో సాధించాలనుకుంటే అది జరగదని పేర్కొన్నారు మీరు డామేజ్ చేస్తే నాకేమవుతది నా దేవుడు డ్యామేజ్




చేయాలి అని ఆయన అన్నారు నాపై ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని అందువలన గత 40 సంవత్సరాలుగా తిరుగులేని రాజకీయ నేతగా ఎదిగి ఈరోజు నేను ఎమ్మెల్యేగా ఉన్నానని పేర్కొన్నారు. మా ఊరిలో మీరు ఎలాంటి చిచ్చులు పెట్టాలని చూసిన అది మీకు కీడు కలిగిస్తుందని పేర్కొన్నారు.

## గ్రామఅభివృద్దే ధ్యేయంగా పని చేపిస్తున్న గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 17**



మునగాల: మండలపరిధిలోని బరాఖాతిగూడెం గ్రామఅభివృద్ధి చేయటమే నా ధ్యేయం అని గ్రామ సర్పంచ్ చల్ల గురవయ్య గారు అన్నారు. శనివారం మనగల మండలం లోని బరాకత్ గూడెం గ్రామం శ్రీనివాస నగర్ లోని ఇందిరమ్మ కాలిని విధులలో పేరుకుపోయిన చెత్తను కంపచెట్ల ను జెసిబి సహాయం తో శుభ్రం చేయించారు,త్వరలో ఈ కాలిని లోని విధుల్లో మట్టి తొలించి, సీ.సీ.రోడ్లు డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టడమే నా కర్తవ్యం అని అన్నారు. అనేక సంవత్సరాలనుండి అభివృద్ధికి నోచుకోని కాలిని అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి దేవరం శ్వేత, నాయకులు రాయిరాల సుమన్, బానోతు సురేష్, అంగోతు మోహన్ రాము, వట్టే నాగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ వీరయ్య వెలగపూడి కృష్ణమూర్తిలకు నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

- మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో 77 సంవత్సరాల క్రితం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన విప్లవ కెరటాలు, అమరజీవులు మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ఆశయాల సాధనలో కమ్యూనిస్టు కార్య కర్తలు, వామపక్ష అభిమానులు ఐక్యంగా పోరాటం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో మచ్చ వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తుల వర్ధంతి వేడుకలను పార్టీ పట్టణ, మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాటి సీనియర్ నాయకులు కోదూరి వెంకటాచారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నైజాం పాలనలో వెట్టి చాకిరి నిర్మూలన, దున్నేవాడికే భూమి కావాలని డిమాండ్ చేస్తూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరు కొనసాగిందన్నారు. ఈ పోరాటంలో నాలుగు వేలమందికి పైగా తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియా డారు. నైజాం పాలనలో ప్రజలు ఎన్నో కష్టనష్టాలకోర్చి సంపాదించిన సొమ్ములో 50 శాతం పటేల్ పట్వారిలు అడ్డగోలుగా దోచుకు తిన్నారని విమర్శించారు. నేడు పాలక ప్రభుత్వాలు అభివృద్ధి మాటున ప్రజల ఆదాయంలో 80 నుండి 100 శాతం సొమ్మును పన్నుల రూపంలో అప్పనంగా దోచుకు తింటున్నారని విమర్శి ంచారు. కోట్లాది రూపాయల విలువచేసే ప్రకృతి వనరులు, సహజ సంపదను పెట్టుబడిదారులకు పారిశ్రామికవేత్తలకు కారు చౌకగా కట్టబెడుతున్నదని మండి పడ్డారు. సైకిలే లేని కాలం నుండి మోటారు సైకిళ్ళు, కార్లు నడిపించుకునే స్తోమత కలిగిన కార్మికులు ప్రజల సొమ్మును ప్రభుత్వాలు పన్నుల పేరుతో లూటీ చేస్తున్నాయని విమర్శించారు. కష్టించి సంపాదించుకున్న పేదల సొమ్ము ను ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడంతో సమాజంలో ఆర్థిక అంతరాలు మరింత పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాలను తిప్పి కొట్టడంతో పాటు ఆర్థిక అంతరాలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించడమే మచ్చ వీరయ్య వెలగపూడి కృష్ణమూర్తిలకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు కోదూరు వెంకటాచారి, రావెళ్ల సుదర్శన్ రావు, కొత్తూరు వెంకటాచారి, కోదూరు రామ కృష్ణ, తెల్లమేకల శేషుబాబు, కూచిపూడి శ్రీదేవి, కాల్వ కోటేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, సామల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# యుద్ధ ప్రాతిపదికన స్మశానవాటికలో సౌకర్యాలు మరమ్మతులు చేపట్టాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 40 వ డివిజన్లో ఉన్న స్మశానవాటికలు అద్వానంగా ఉండి దహన సంస్కారాలు చేయలేని పరిస్థితిలో ఉన్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఒక ప్రకటనలో తెలిపినారు డివిజన్లో కుమ్మరివాడ హిందూ స్మశానవాటిక ఉర్సు చెరువు వద్ద గల హిందూ స్మశాన వాటిక కురుమ స్మశాన వాటికల లో దహనసంస్కారాలు చేయా లన్న కనీస సౌకర్యాలు కరువైనాయని అన్నారు ఉర్సు చెరువు వద్దగల స్మశాన వాటిక స్థలం తక్కువగా ఉందని ఇట్టి స్మశాన వాటికకు ఉర్సు కరీమాబాద్ ప్రాంతంలోని కి చెందిన అన్ని కులాల వారు దహన సంస్కారాలు నిర్వహిస్తారని ఆయన అన్నారు శవాలు కాల్చడానికి ప్లాట్ఫారం లు స్థానాల గదులు కూర్చో డానికి షెడ్ లు ఎముకల ను భద్రప రచడానికి గదులు లేవు నీటి సౌకర్యం బోరింగ్ ద్వారా ఉపయోగించుకోవలసిన పరిస్థితి ఉంది ఉర్సు చెరువు వద్ద గల హిందూ స్మశాన వాటికలో ప్రతిరోజు ఐదు నుండి ఆరుగురి శవాలు దహనంచేస్తారని ఈరోజు 17వ తారీఖున ఆరుగురికి పక్షికి పెట్టడానికి వందల సంఖ్యలో బంధువులు వచ్చినారని కనీసం నిలబడడానికి స్థలం లేదు ఇట్టిస్మశాన వాటిక ప్రక్కనగల చెరువు స్థలమును స్మశాన వాటిక కు కొంత కలు పాలని మూడు స్మశానవాటికలలో అన్ని విధాల సౌకర్యం కల్పించుటకు ఆరు సంవత్సరాల క్రితంఒక కోటి 40 లక్షల సీఎం నిధులు మంజూరు అయినాయని కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు కావడం లేదన్నారు ఇప్పటికైనా వరంగల్ మహా నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ బాజ్పాయి గారు చొరవ తీసుకోవాలని కోరారు.



# పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

- ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం.
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం పరకాల పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ పరకాల,నడికూడ మండలాలకు చెందిన 123 మంది లబ్ధిదారులకు 1కోటి23 లక్షల 14వేల 268 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి & షాది ముబారక్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మొత్తం కళ్యాణ లక్ష్మి ద్వారా 2576 మందికి 25కోట్ల 78లక్షల 98వేల816 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అంది స్తున్నామన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్య మని,కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న దని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.




# జీవితం చాలా విలువైనది

## - సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రతి వాహనదారుడు జీవితం చాలా విలు వైనదిగా భావిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొంది ంచేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన ’ కాజీపేట పోలీసుల ఆధ్వర్యంలో కాజీపేట లోని నర్సింగ్ కళాశాల లో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా కల్పించే విధంగా విద్యార్థు లకు వ్యాస రచన పోటీలను నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా పెద్ద సంఖ్యలో యువతను కోల్పోతున్నామని, ఇందుకు కారణం యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం కారణమని.రహదారి భద్రత విషయంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించా లన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని, కాబట్టి ట్రాఫిక్ నియమాలను గౌరవించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం ఉత్తమమైన వ్యాసం వ్రాసిన విద్యార్థులకు డీసీపీ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, కాజీపేట ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ వెంకన్నతో పాటు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పేదల ఇంటి కలకు శుభారంభం చేసిన

- డిసిసి జిల్లా అధ్యక్షులు ఎండీ అయూబ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 41వ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారు శైదాది బేగం నివాసాన్ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ అయూబ్ సందర్శించి ముగ్గు పోసి శుభారంభం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అయూబ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పాలన సాగిస్తోందని తెలిపారు. హౌసింగ్ మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఇందిరమ్మ వంటి గృహ నిర్మాణ పథకాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు, పేదల పక్షపాతి మంత్రి కొండా సురేఖ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారని అయూబ్ తెలిపారు. ప్రజల జీవితాల్లో భద్రత, గౌరవం, అభివృద్ధి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.



# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని “అమ్మగూడెం పంచాయతీ సర్పంచ్ పొట్ట లక్ష్మి సూచించారు. గ్రామంలో నిర్వహించిన షటిల్, వాలీబాల్, క్రికెట్ పోటీలలో విజేతలకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...గ్రామీణ క్రీడల వలన యువత మధ్య స్నేహభావం పెంపోందిస్తుందని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సాహించాలని కోరారు. క్రీడల వలన గ్రామీణ యువత లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి వెలుగులోకి వస్తుందన్నారు. యువత చెడు మార్గాలను వదిలేసి... సమాజ సేవా వైపు పయనించాలని సూచించారు. క్రీడల నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు, వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు. ‘కొత్తా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వాసంశెట్టి రవి,క్రీడల నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు, వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు, కొత్తా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పొట్ట చంద్రశేఖర్, వాసంశెట్టి రవి, శంకర్రావు, పసుపులేటి నరసింహారావు, సుంకర నరసింహారావు, సాయి, చింటూ, వాసంశెట్టి అజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో 58వ సీనియర్ జాతీయ ఖో ఖో పోటీలు

- ఐదు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించాశీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



58వ జాతీయ సీనియర్ ఖో ఖో ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి ఖో ఖో పోటీలను విజయ వంతంగానిర్వహించడంలో తమ అమూ ల్యమైన సహకారాన్ని అందించిన పత్రికా సాహోదరులు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, క్రీడాభిమానులు ఇతర సంబంధిత శాఖల అధికారులకు నిర్వాహక కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ప్రత్యేకంగా పోటీలకు విశేష ప్రచారం కల్పించి, క్రీడాకారుల ప్రతిభను ప్రజలకు చేరువ చేసిన పత్రికా సోదరుల పాత్ర మరువలేనిది.అలాగే పోటీల నిర్వహణకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించి, శాంతియుత వాతావరణంలో పోటీలు జరగడానికి సహకరించిన మున్సిపల్ యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.అందరి సహకారంతోనే 58వ సీనియర్ జాతీయ ఖోఖో పోటీలు ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయి.భవిష్యత్తులో కూడా ఇలానే క్రీడల అభివృద్ధికి మీ అందరి సహకారం అందాలని ఆకాంక్షిస్తున్నాము.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన

- ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని అమరవీరుల భవనం యందు వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులకు అవసరమైన వైద్య సేవలు, విశ్రాంతి, వినోదం మరియు భద్రత కల్పించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని అన్నారు.వయో వృద్ధులు సమాజంలో గౌరవంగా, ఆనందంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ కాశివిశ్వేశ్వర స్వామి దేవాలయము కాశిబుగ్గ లో

- శివరాత్రి మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని.
- గణపతి సహిత రుద్ర చండీ హోమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శనివారం రోజు ఉవ 6:00 గంటలకు.మాస శివరాత్రి మరియు మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని గణపతి సహిత రుద్రచండి హోమం వేదపండితుల వేదఘోషతో వైభవంగా జరిగింది,ఇందులో శ్రీబయ్యాస్వామి మాజి కార్పోరేటర్, ఓరుగంటి కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం,బొమ్మగాని క్రిష్ణమూర్తి, నాగమళ్ల ఓంకారేశ్వర్,బండారి భాస్కర్ దంపతులు ,పాల్గొని పూజలు నిర్వహించారు.పూర్వ ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు శ్రీ గుండేటి నరేంద్ర కుమార్ 20వ డివిజన్ కార్పోరేటర్,డావగోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు ఈవో ఎన్. వెంకట్రావు నేతృత్వంలో హోమం జరిగింది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# దర్శకుడు వి. వి. వినాయక్ కలిసిన కాపు నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు ప్రముఖ సినీ దర్శకుడు వి.వి వినాయక్ ను కాపు నాయకులు శనివారం ఆయన స్వగృహంలో కలిశారు సంక్రాంతికి చాగల్లు గ్రామంలో తన స్వగృహానికి వచ్చిన వి.వి. వినాయక్ ని కాపు నాయకులు చాగల్లు స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి వినాయక్ కి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నబాబు సోదరుడు కె కళ్యాణ రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ,పెద్దేవం సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, కొవ్వూరు నియోజకవర్గ కాపు నాయకులు నల్లాకుల వేణుగోపాలకృష్ణ ,కోడి గంగారావు, సాయిన సుబ్బారావు,వేము రామారావు , సుంకర సత్యనారాయణ, నామ ప్రకాశం జట్టా ఏడుకొండలు, ఉన్నారు.



# మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పులి శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**మార్కాపురం జిల్లాజనవరి 18 నీలగిరి వార్తా ప్రతినిధి.**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పులి శ్రీనివాసులు శనివారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు.అంతకుముందు కలెక్టరేట్‌కు చేరుకున్న శ్రీనివాసులుకు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గతంలో సిటీ కార్పొరేషన్ కమిషనర్‌గా సేవలందించిన పులి శ్రీనివాసులు పరిపాలనా రంగంలో విశేష అనుభవం కలిగిన అధికారి కావడంతో, జిల్లాలో సమర్థవంతమైన పాలన అందిస్తారనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేశారు.



# గాలిపటం ఎగరేస్తూ కరెంట్ షాక్ బాలుడికి తీవ్ర గాయాలు

**మార్కాపురం జిల్లాజనవరి 18 నీలగిరి వార్తా ప్రతినిధి.**

మార్కాపురం పట్టణంలోని 17వ బ్లాక్‌లో, న్యూ కరెంట్ ఆఫీస్ వెనుక గల ప్రాంతంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. షేక్ మహాబన్నీ గారి కుమారుడు షేక్ ఖాసీంవలి గాలిపటం ఎగరేస్తున్న సమయంలో గాలిపటం కరెంట్ వైర్లపై పడటంతో ఆయనకు కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడుస్థానికులు వెంటనే స్పందించి గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.ఈ సంఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. గాలిపటాల పండుగలు, ఆటల సమయంలో కరెంట్ వైర్ల సమీపంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని ప్రజలను అధికారులు, స్థానికులు కోరుతున్నారు.ఇటువంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే విద్యుత్ లైన్ల సమీపంలో గాలిపటాలు ఎగరేయకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



# హామీలను విస్మరించిన పార్టీలను ఓడించాలి

- దోచుకోవడానికే ఎన్నికల్లో ప్రలోభాలు.- రాజకీయ విలువల స్థాపనకై మున్సిపల్ ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) పోటీ.
- ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించిన పార్టీలను మునిసిపల్ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయ విలువలను కాపాడడానికి ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

శనివారం నర్సంపేట మున్సిపల్ పరిధి లోని మాదన్నపేట ఎం సి పి ఐ (యు) ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వ యంత్రాంగం మాదన్నపేట మహేశ్వరం రాజ పల్లె నాగూర్ల పల్లె పర్ష నాయక్ తండా తదితర గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసి ఆయా గ్రామాల అభివృద్ధిని నీరుగార్చారని, గ్రామీణ ఉపాధి హామీ పథకం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో జనాభా పెరుగుతుండగా కనీస సౌకర్యాలు ఉపాధి తగ్గిపోతున్నాయని కానీ ఎన్నికలు రాగానే పాలక పార్టీలు విపరీతంగా డబ్బు మద్యం ఇతర ప్రలోభాలతో గెలిచి మరింత దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని పట్టణ ఓటర్లు ప్రజలు అప్రమత్తం కావాలని లేకపోతే అనేక ఇబ్బందులకు గురవుతా



మని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) కలిసి వచ్చే వామపక్ష కమ్యూనిస్టు పార్టీలను సామాజిక శక్తులను కలుపుకొని పోటీ చేస్తుందని, ఓట్లు సీట్లు అధికారం లక్ష్యం కాకుండా రాజకీయ విలువలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎన్నికలను ఉపయోగించుకోవాలని అన్నారు. నర్సంపేట పట్టణ సమగ్రాభివృద్ధికి పాటుపడాలంటే చిత్తశుద్ధి కలిగిన ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య నాయకులు కేశెట్టి శ్రీను గుర్రం రవి కందికొండ సాంబయ్య వక్కల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట పశు వైద్య సేవలు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రూపుమార్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో రైతు ముంగిట పశు వైద్య సేవలు అందించేందుకు సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో పి. రూపుమార్ తెలిపారు. మండలం లోని రాయగూడెం లో శనివారం గోపాలమిత్ర ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరం ను నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా లో 248 గోపాలమిత్రల ద్వారా రైతులకు పశు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి ద్వారా రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని సూచించారు. అందుకు గోపాల మిత్ర ద్వారా ఏర్పాటు చేస్తున్న వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోపాలమిత్ర ల వైద్య సేవలతో రైతులు పశు సంతతి ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా లో రైతుల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిభిరాలు వైద్య సేవలతో రైతులు పశు సంతతి ని అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా లో రైతుల సౌకర్యార్థం మరిన్ని వైద్య శిభిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోపాలమిత్రలకు అందాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను సోమవారం నాటికి అందేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వర రావు, సర్పంచ్ బోయిన వేణు, ఉప సర్పంచ్ ప్రేమకుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.కిషోర్, చెరువుమాదారం వైద్యాధికారి డాక్టర్. సాహితీ, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువు షాది ఖానా నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు?

## ప్రభుత్వాన్ని స్పష్టత కోరిన డా. షేక్ మహబూబ్ వలి

**మార్కాపురం జిల్లా జనవరి 17 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం జిల్లా, తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో ముస్లిం మైనారిటీ ప్రజలకు ఉపయోగపడాల్సిన షాది ఖానా నిర్మాణం దశాబ్దకాలంగా పూర్తికాకపోవడంపై ఉమ్మడి జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు శనివారం తుమ్మల చెరువులో స్థానిక గ్రామస్థులతో కలిసి షాది ఖానా నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. తర్లుపాడు మండలంలో అత్యధిక మైనారిటీ ముస్లిం సోదరులు నివసిస్తున్న గ్రామంగా తుమ్మలచెరువు గుర్తింపు పొందిందని, ఇక్కడి ప్రజలు ప్రధానంగా రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు.అయితే, గ్రామంలో నిర్మాణంలో ఉన్న షాది ఖానా పనులు పదేళ్లకు పైగా పూర్తికాకపోవడంతో వివాహాలు, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా షాది ఖానా నిర్మాణం మాత్రం "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్టుగా నిలిచిపోయిందని ప్రస్తావించారు.ప్రస్తుతం షాది ఖానా ఆవరణ ముల్ల కంపలు, చెత్తాచెదారంతో నిండి పాడుబడి ఉన్నదని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని డా. షేక్ మహబూబ్ వలి పేర్కొన్నారు. మైనారిటీలకు అండగా ఉన్నామని చెప్పే ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా వెంటనే నిధులు విడుదల చేసి షాది ఖానా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన తర్లుపాడు మం డల డిప్యూటీ ఎంపీపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ హుస్సేన్, తుమ్మలచెరువు గ్రామ పెద్దలు సయ్యద్ అమీర్, సయ్యద్ గౌస్, షేక్ షఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ అబ్దుల్, పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామవాసులు పాల్గొన్నారు.





# మౌని అమావాస్య సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ ముద్దసానమ్మ అమ్మవారి విశేష పూజలు

**మార్కాపురం జిల్లా జనవరి17 నీలగిరి వార్త ప్రతినిధి.**

శ్రీ శ్రీ శ్రీ ముద్దసానమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 18 జనవరి ఆదివారం మరియు మౌని అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకమైన విశేష అలంకరణ, అర్చన, అభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ తెలియ చేశారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకోవడం వల్ల భక్తులకు శుభఫలితాలు కలుగుతాయని పూజారులు తెలిపారు. కావున భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శన భాగ్యాన్ని పొందాలని, అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా దేవస్థాన కమిటీ మనవి చేశారు.



# కురువ లక్ష్మి మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన - టిడిపి నాయకులు

**మంత్రాలయం, జనవరి 17 నీలగిరి వార్త**

మంత్రాలయం టీడీపీ కార్యకర్త సిద్దు వాళ్ళ అమ్మ కురువ లక్ష్మీ స్వర్గస్తులు అయినటువంటి విషయం తెలుసుకొని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ టౌన్ ఇంచార్జీ వరదరాజులు,ఎంపిటిసి మెకల వెంకటేష్ సొసైటీ డైరెక్టర్ డీసీ తిమ్మప్ప, మండల కార్యదర్శి కమ్మరి నరసింహ,యూనిట్ కన్వీనర్ ఆర్కే రఘు, బూత్ ఇంచార్జ్ మేకల నరసింహ టిడిపి నాయకులు గుడిసె రాజు, రామచంద్ర మీడిగిలిదిన్నె ఖాసీం, మీడిగిలిదిన్నె రఘు,లు కలసి రామచంద్ర నగర్ లోని సిద్దు స్వగృహానికి చేరుకొని భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మట్టి ఖర్చులకు గాను టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు 5000 రూపాయలును సిద్దు కు ఇవ్వడం జరిగింది.అధర్య పడొద్దు అండగా ఉంటామని టిడిపి నాయకులు హామీ ఇచ్చారు.



# కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ ఎన్నికల పై ప్రభావం ఉంటుంది...- కార్మిక సంఘాలు ప్రభుత్వానికి హెచ్చరిక....**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

ఈరోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రంలో కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ దశరథ్ . ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ ఈ సమావేశాన్ని కి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు విరుద్ధంగా ఉందని అన్నారు అదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదని కార్మిక చట్టాలను ఉన్నత వర్గాలకు అనుకూలంగా పనిచేస్తున్నారని కార్మికులకు కనీసం పెరిగే ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని పని భారం పని భద్రత ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాన్ని పకడ్బందీ అమలు చేయాలని పని గంటలను తగ్గించాలని. ప్రతి కార్మికులు పని భద్రత కల్పించాలని కార్మికులకు పెరిగిన ధరలు కనుగుణంగా కొత్త ప్రభుత్వం వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా



కార్యదర్శి పి బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు దశరథ్ రైతు సంఘం జిల్లా కన్వీనర్ దేవయ్య ఏఐటీయూసీ. జి రాజు ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు. కి. శ్రీనివాస్ ఎండి రఫీక్ పద్మ సునీత అనిత సందీప్ లక్ష్మి నరసింహులు సంగమేశ్వర్ దశరథ్ దేవయ్య అఖిల రజిత. విజయలక్ష్మి పద్మ వీరేందర్ ప్రవీణ్ రమేష్ స్రవంతి సత్యం అర్జున్ ముస్లిం భాస్కర్ వాసవి మమత ఫాతిమా. కార్మికులు పాల్గొన్నారు ఈ సమావేశంలో

# అంతర్గాంలో సి.ఎం కప్ 2025 టార్చ్ ర్యాలి..!!

**- గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ సి.ఎం కప్ పోటీలు.**

**- అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్**

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 17 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సి.ఎం కప్ 2025 టార్చ్ ర్యాలి (2వ ఎడిషన్) కార్యక్రమం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ కేంద్రంలో ప్రారంభమైంది. ఈ టార్చ్‌ను స్థానిక శాసనసభ్యులు ప్రారంభించి అంతర్గాం మండలానికి పంపించారు.అంతర్గాం మండలంలో తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో టార్చ్‌ను వెలిగించి ర్యాలీని కొనసాగించారు. ఈ ర్యాలీ టీటీఎస్ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రారంభమై అంతర్గాం చౌరస్తా వరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ,మొత్తం 44 క్రీడాంశాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు దశలవారీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన అనంతరం రాష్ట్ర స్థాయిలో ఫైనల్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాధికారి సురేష్, ఎంపీడీఓ తిరుపతి, ఎంపీవో వేణు, టీటీఎస్ అంతర్గాం హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్ శోభ, టిటిఎస్ అంతర్గాం సర్పంచ్ రవికుమార్‌తో పాటు వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, యువకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, మండలంలోని అన్ని పాఠశాలల అధ్యాపకులు,




విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అంతర్గాం చౌరస్తాలో టార్చ్‌ను పాలకుర్తి, ధర్మారం, జూలపల్లి, ఎలిగేడు మండలాలకు కొనసాగించేందుకు జిల్లా క్రీడాధికారి సురేష్‌కు అప్పగించారు. సి.ఎం కప్2025 క్రీడల షెడ్యూల్: గ్రామ స్థాయి క్రీడలు: 17 నుండి 22 జనవరి 2026 (6 రోజులు)మండల / ఖుదీం స్థాయి క్రీడలు: 28 నుండి 31 జనవరి 2026 (4 రోజులు)అసెంబ్లీ స్థాయి క్రీడలు: 3 నుండి 5 ఫిబ్రవరి 2026 (3 రోజులు) జిల్లా స్థాయి క్రీడలు: 9 నుండి 12 ఫిబ్రవరి 2026 (4 రోజులు) రాష్ట్ర స్థాయి క్రీడలు: 20 నుండి 23 ఫిబ్రవరి 2026 (4 రోజులు).

# బీజేపీ అర్బన్ మండల శాఖ అధ్వర్యంలో బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల" సమావేశం

**- అర్బన్ మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ అధ్యక్షతన**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ వేములవాడ అర్బన్ మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ అధ్యక్షతన " బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కార్యశాల" సమావేశం నిర్వహించబడింది బూత్ స్థాయే బీజేపీకి బలమైన పునాది ప్రతి నాయకుడు ముందుగా తమ తమ బూత్‌లను పటిష్టం చేయాలి పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలి బలమైన బూత్‌లు బలమైన పార్టీని నిర్మిస్తాయి. కాబట్టి ప్రతి బూత్ కమిటీ సమగ్ర ఓటరు డేటా నిరంతర ప్రచారం మరియు పోలింగ్ రోజుకు పూర్తి స్థాయి సంసిద్ధతను కలిగి ఉండాలి సమన్వయం అత్యంత కీలకం.కార్యకలాపాలు మరియు జిల్లా వ్యూహాన్ని సమర్థవంతంగా అనుసంధానించాలి. శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు చురుకైన పర్యవేక్షణ మరియు మద్దతు ద్వారా బూత్‌లను బలోపేతం చేయాలి ప్రతి స్థాయిలో సంస్థాగత ప్రణాళికలను క్రమశిక్షణతో అమలు చేయడం ఎన్నికల విజయాన్ని మరియు రాజకీయ బలాన్ని నిర్ణయిస్తుంది. కార్యకర్తల అంకితభావమే పార్టీ విజయాలకు మూలాధారం ప్రతి వార్డు ప్రతి బూత్‌లో బలమైన నిర్మాణం అవసరం. ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజల పక్షాన నిరంతరం పనిచేయాలని సూచించారు ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్ మండల ప్రధాన కార్యదర్శిలు చంద్రగిరి ప్రశాంత్, గుండెకర్ల లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు బి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏరుగోక్కుల రమేష్ మండల కార్యదర్శులు సంజీవరెడ్డి, బూర శేఖర్ సీనియర్ నాయకులు రేగుల పరుశురాం, పల్లె బోయిన అంజయ్య, యాదవ్





జక్కుల మధు, నాయకులు చింతకుంట నరసయ్య, ఎర్రం లక్ష్మీనర్సు, పేరంగాని మల్లేశం, గణేష్ ముద్దంగుల రవి, కంసాని రాము, ఎడ్ల హరీష్, దామోదర్ రెడ్డి, రేగుల మల్లేశం ,మర్రిపెద్ది వికాస్, లింగంపల్లి సాయికృష్ణ, ముడికే శ్రీనివాస్, కనకరాజు మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాలలో గోవులకు వైద్య పరీక్షలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన తిప్పాపురం గోశాలలో ఉన్న గోవులకు శనివారం రోజున వైద్య పరీక్షలు నిర్వహించారు శ్రీ రాజరాజేశ్వర స్వామికి సంబంధించిన కోడెలకు కరీంనగర్ నుండి వచ్చిన వాస్, ఏడి డిఎల్ ల్యాబ్ వైద్య బృందం మెడికల్ టెస్టులు చేపట్టింది. ఈ సందర్భంగా గోవుల నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తము ల్యాబ్ కు పంపారు ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ఈఓ రమాదేవి స్వయంగా గోశాలకు వెళ్లి పరిశీలించారు. గోవుల ఆరోగ్య సంరక్షణపై తగిన సూచనలు ఇచ్చారు ఆలయ సిబ్బంది వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# మాఘ అమావాస్య జాతర, మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఆలయ ఈవో రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడకు దత్తత దేవాలయమైన శ్రీ సీతారాముల స్వామివారి దేవస్థానంలో మామిడిపల్లి కొనరావుపేట మండలం 18 జనవరి (ఆదివారం) జరగనున్న మాఘ అమావాస్య జాతరకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.అదేవిధంగా సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం మరియు రాబోయే మహా శివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకొని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర సౌకర్యాలు కల్పించాలని ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సిబ్బందికి సూచనలు చేశారు భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లుత్రాగునీటి ఏర్పాట్లుక్యూలైన్స్ నిర్వహణపార్కింగ్ సదుపాయాలువిద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈవో సూచించారు.





# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం: పోచారం ప్రాజెక్టుకు భారీగా నిధులు కేటాయించడంపై హర్షం!

**- నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**

**- డివిటి కృష్ణయ్య ముదిరాజ్**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు పోచారం ప్రాజెక్టు వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్టును టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు గాను, బోటు షికారు, గెస్ట్ రూములు మరియు ఇతర నిర్మాణాల కోసం ఎమ్మెల్యే మూడు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కి, ఉప ముఖ్యమంత్రికి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి, జూపల్లి కృష్ణారావుకి, సీతక్కకి మరియు ప్రత్యేకంగా చొరవ చూపిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం, ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మొదటి మరియు రెండవ బహుమతులను ప్రధానం చేయనున్నారు.

# కామారెడ్డి , ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**కామారెడ్డి , ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ/ కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు.**

**- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకత తో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమోహన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కెనాల్‌లో పడి యువకుడు మృతి..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 17:**

పెద్దపల్లి జిల్లా చందపల్లి (డబుల్ బెడ్‌రూమ్) ప్రాంతానికి చెందిన సయ్యద్ సహద్ (19) అనే యువకుడు ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది. తండ్రి ఖాదర్.పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో సెకండియర్ చదువుతున్న సయ్యద్ సహద్ నిన్న (16.01.2026) రోజున తన కుటుంబానికి చెందిన మేకలను మేపడానికి వెళ్లాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో చందపల్లి శివారులోని డి83 కెనాల్ (పవర్ హౌస్ సమీపంలో) వద్ద మేకలు కెనాల్‌లో పడిపోవడంతో వాటిని బయటకు తీయబోయాడు.ఈ సమయంలో ఈత రాకపోవడంతో సయ్యద్ సహద్ ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు రాత్రి నుంచి గాలింపు చేపట్టగా శుక్రవారం ఉదయం పవర్ హౌస్ సమీపంలో మృతదేహం లభ్యమైంది.ఈ ఘటనపై మృతుడి తండ్రి ఖాదర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో చందపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# వేములవాడ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి కోటి 30 లక్షలు మంజూరు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన అంబేద్కర్ డివిజన్ సంఘం నాయకులు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ డివిజన్ కేంద్రంలో భారత రత్న, ఆధునిక భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం నిర్మాణానికి గాను రూ.1 కోటి 30 లక్షలు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ మరియు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను అంబేద్కర్ సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి, స్వీట్లు పంచుతూ, పటాసులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతి రోజున ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అతి తక్కువ సమయంలోనే నిధులు మంజూరు చేయించి అంబేద్కర్ భవనం నిర్మాణానికి కృషి చేసినందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేములవాడ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి

**హైదరాబాద్,జనవరి17నీలగిరి వార్త**

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు. లాజిస్టిక్స్ ఎడిగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అవఆ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

# కృష్ణానగర్‌లో పేలిన వాషిగ్ మెషిన్

- పేలుడు ధాటికి ముక్కలైన మెషిన్

**హైదరాబాద్,జనవరి17 నీలగిరి వార్త**

నగరంలో వాషింగ్ మెషిన్ పేలుడు ఘటన కలకలం రేపింది. ఇటీవల.. అమీర్‌పేటలోని ఓ ఇంట్లో వాషింగ్ మెషిన్ పేలిన ఘటన మరువక ముందే కృష్ణానగర్‌లో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో రన్నింగ్‌లో ఉన్న వాషింగ్ మెషిన్ ఒక్కసారిగా పేలింది. బట్టలు ఉతకేందుకు.. మెషిన్ ఆన్ చేసి ఉంచగా.. అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. రన్నింగ్‌లో ఉండగానే భారీ శబ్దంతో పేలిపోయింది. పేలుడు ధాటికి ఆ వాషింగ్ మిషన్ ముక్కలు ముక్కలైంది. అయితే.. ఘటనా సమయంలో వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ప్రభావంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా వాషింగ్ మెషిన్ పేలడంతో ఇంట్లోని వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కాగా.. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు హైదరాబాద్‌లో తరుచుగా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గత నవంబర్‌లోనూ అమీర్‌పేట్‌లోని ఒక ఇంటి బాల్కనీలో వాషింగ్ మెషిన్ రన్నింగ్‌లో ఉండగా భారీ శబ్దంతో పేలి తునాతునకలైంది. ఆ ఘటనలోనూ ఎవరూ మెషిన్ దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అలాగే.. డిసెంబర్ 2025లో ఎస్ఆర్ నగర్ పరిధిలో వాషింగ్ మెషిన్ పేలిన ఘటనలో కంపెనీపై కేసు నమోదైంది. ఇలా తరచుగా వాషింగ్ మెషిన్‌లు పేలుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

- ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి
- పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,జనవరి17 నీలగిరి వార్త**

ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా జిల్లాల పునర్విభజన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి అందాల్సిన అవసరాలను వివరించాలన్నారు. కేసీఆర్ పరిపాలన, వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూబ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వెల్లడించారు. దీంతోపాటు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు. ఒకప్పుడు తీవ్రంగా వెనుకబడిన నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్న నల్లగొండ జిల్లాకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరును పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. గతంలో టీయూఎఫ్ఐడీసీ , పురపాలక శాఖ ద్వారా గతంలో అనేక వందల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు.

# తిరుగు ప్రయాణంలో జనం

- రద్దీ తట్టుకునేలా ట్రాఫిక్ మళ్లింపు

**నల్లగొండ,జనవరి17 నీలగిరి వార్త**

సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుంటూరు-మిర్యాలగూడ- హాలియా- చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు.

# నందమూరి తారకరామారావు వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిన

- టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం, జనవరి 17 నీలగిరి వార్త**



మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు నందమూరి అభిమానులకు వారు తెలియజేస్తూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక, తెలుగువారి ఆరాధ్యదైవం స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా అన్ని మండలాలలో ఘనంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు.అలాగే మంత్రాలయం మండల కేంద్రంలో ఉదయం 10:00 గంటలకు మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీసీల రిజర్వేషన్లపై సర్కార్ కుంటిసాకులు ఎన్నికల్లో బుద్ధి చెబుతామన్న బీసీ సాధికారిత సంఘం

- కేవలం 31 శాతంతో సరిపెడతారా? 42 శాతం రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని పిలవాల్సిందే!
- జనరల్ స్థానాల్లోనూ బీసీలనే గెలిపిస్తాం.. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామన్న కొండ దేవయ్య పటేల్
- కాంగ్రెస్ 42 శాతం స్తామంటోంది సరే.. మరి మిగతా పార్టీల మాటేంటి? పొలాస నరేందర్ నిలదీత
- బీసీ రిజర్వేషన్ల సాధనలో సర్కార్ విఫలం కేంద్రంపై న్యాయపోరాటం చేయాలని బీసీ సంఘాల డిమాండ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికల వేళ బీసీ రిజర్వేషన్ల అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. బీసీలకు మున్సిపాలిటీల్లో కేటాయించిన 31.4 శాతం రిజర్వేషన్లపై బీసీ సాధికారిత సంఘం నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులను ఆమోదించలేదనే నెపంతో, కోర్టు అడ్డంకులను సాకుగా చూపి, నిధులు మురిగిపోతాయన్న కారణంతో హడావుడిగా ఎన్నికలు నిర్వహించడం సరికాదని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ మండిపడ్డారు. ప్రభుత్వం చెప్పినట్టు 42 శాతం రిజర్వేషన్లు సాధించకుండానే ఎన్నికలకు వెళ్లడం బీసీలకు తీరని అన్యాయం చేయడమేనని వారు ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ తమ వంతుగా 42 శాతం స్థానాలను బీసీలకు ఇస్తామని చెబుతోంది సరే, మరి మిగతా పార్టీల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, అన్ని రాజకీయ పార్టీలు కూడా కాంగ్రెస్ మాదిరిగానే 42 శాతం సీట్లను బీసీలకే కేటాయించేలా బాధ్యత తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీసీల ఐక్యతకు తూట్లు పొడిచే కుట్రలు సాగుతున్నాయని, ఈ ఎన్నికల్లో బీసీ వ్యతిరేకులకు బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు. కేటాయించిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా బీసీ అభ్యర్థులను గెలిపించుకుని మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతామని దేవయ్య పటేల్ పొలాస నరేందర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులోనైనా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా న్యాయ పోరాటం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# నేడు సి.ఐ.టి.యు రాష్ట్ర మహాసభలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



మందమర్రి సి.ఐ.టి.యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యులు మంద నరసింహారావు, గౌరవాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా శనివారం నిర్వహించిన సమావేశంలో తుమ్మల రాజిరెడ్డి, మంద నరసింహారావు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా ఆదివారం సిఐటియు రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సింగరేణి కార్మికుల సమస్యల పై అనుసరించే విధివిధానాల పై చర్చించడం జరుగుతుందని అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా గుర్తింపు సంఘం రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘాలు అయినటువంటి ఏ.ఐ.టి.యు.సి, ఐ.ఎన్.టి.యు.సి సంఘాలు యాజమాన్యాలతో కుమ్మక్కై కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు 48 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, సింగరేణి యాజమాన్యం వసూలు చేయకుండా బ్యాంక్ ల నుంచి రుణం తీసుకొని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేస్తూ దిగిపోయిన కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. కార్మికుల సొంతింటి కల సమస్య, టాక్స్ సమస్య ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు పరిష్కారం లేక ఉన్నాయని తెలిపారు. సింగరేణి డబ్బులను ఫుట్బాల్ మ్యాచ్లు, ఇతర రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులకు ఏ.టీ.ఎం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకుంటుందని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని తెలిపారు. ఆదివారం జరుగుతున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జడల ప్రవీణ్, నామాన్ని సురేష్, జోరుక వెంకటేష్, అన్ని గనుల పిట్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధికి కృషి షాదిఖానా అభివృద్ధి పనులకు రూ. 80 లక్షలతో శంకుస్థాపన

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు వేములవాడ పట్టణంలో రూ. 80 లక్షలతో అసంపూర్తిగా ఉన్న షాదీ ఖానా నిర్మాణ పనులకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతోందన్నారు.

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న షాదీఖానా నిర్మాణానికి రూ.80 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులు సరిపోకపోతే అదనపు నిధులు మంజూరు చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. వేములవాడలో షాదిఖానా నిర్మాణంతో ముస్లిం కుటుంబాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఫంక్షన్ హాల్ నిర్మాణంతో ఖర్చులు ఆదా అవుతాయని వివరించారు. వాటిని మీ పిల్లల భవిష్యత్తు అవసరాలకు వినియోగించాలని సూచించారు. పిల్లలందరికీ ఉన్నత చదువులు చెప్పించాలని, వారు ఉద్యోగాలు సాదించిన తరువాత నిర్ణీత వయసు వచ్చిన వారికి పెండ్లి చేయాలని సూచించారు. పిల్లలందరూ చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, మంచి ఉద్యోగాలు, వివిధ రంగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్సిపాలిటీల చైర్మన్ రిజర్వేషన్లను ప్రకటించిన ప్రభుత్వం

- వేములవాడ: బీసీ జనరల్
- సిరిసిల్ల: జనరల్ మహిళలి

వేములవాడ మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎస్టీ జనరల్ వార్డ్
12వ వార్డు ఎస్టి జనరల్

**ఎస్సీ జనరల్ స్థానాలు**

17వ వార్డు ఎస్సీ జనరల్
20వ వార్డు ఎస్సీ జరల్

**ఎస్సీ మహిళా జనరల్ స్థానాలు**

3వ వార్డు ఎస్సీ మహిళ
13వ వార్డు ఎస్సీ మహిళ

**అన్ రిజర్వ్ (జనరల్ స్థానాలు)**

4వ వార్డు జనరల్
6వ వార్డు జనరల్
7వ వార్డు జనరల్
14వ వార్డు జనరల్
18వ వార్డు జనరల్
25 వ వార్డు జనరల్

**అన్ రిజర్వ్ (జనరల్ మహిళ స్థానాలు)**

2వ వార్డ్ జనరల్ మహిళ
5వ వార్డు జనరల్ మహిళ
9వ వార్డు జనరల్ మహిళ
10వ వార్డు జనరల్ మహిళ
19వ వార్డు జనరల్ మహిళ
22వ వార్డు జనరల్ మహిళ
26వ వార్డు జనరల్ మహిళ
28వ వార్డు జనరల్ మహిళ




**బీసీ జనరల్ స్థానాలు**

8వ వార్డు బీసీ జనరల్
15వ వార్డు బీసీ జనరల్
16వ వార్డు బీసీ జనరల్
21 వ వార్డు బీసీ జనరల్
24 వ వార్డు బీసీ జనరల్

**బీసీ జనరల్ మహిళా స్థానాలు**

1వ వార్డు బీసీ మహిళ
11వ వార్డు బీసీ మహిళ
23వ వార్డు బీసీ మహిళ
27వ వార్డు బీసీ మహిళ

# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది

## ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్



’యుఫోరియా’తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా’కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు’లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. ’యుఫోరియా’ రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా ప్రశంసలు అందుకుంటుంది. అంటూ గుణశేఖర్ ప్రశంసలు కురిపించారు.






# హిట్టు కొట్టి చూపించా

## వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా: శర్వానంద్

‘నారీ నారీ నడుమ మురారి’తో చెప్పి మరీ హిట్టు కొట్టాన’ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. ‘ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా ’చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ’ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు

# మరో భిన్నమైన కథతో ధనుష్..కర మూవీ

రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పరిమితం కాకుండా, ఎప్పటికప్పుడు కొత్త కథలు, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న తమిళ స్టార్ ధనుష్ మరోసారి వార్తల్లో నిలిచారు. కథల ఎంపికలో తనకంటూ ప్రత్యేకమైన స్టైల్‌ను కొనసాగిస్తున్న ధనుష్, గత ఏడాది మూడు భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించాడు.గత ఏడాది తెలుగులో ’కుబేరా’, తమిళంలో ’ఇడ్లీ కడాయ్’, హిందీలో ’తేరే ఇష్క్ మేన్’ చిత్రాల్లో నటించిన ధనుష్, ఈ మూడింటిలో ’ఇడ్లీ కడాయ్’ మినహా మిగిలిన రెండు సినిమాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్నాడు. ఈ విజయాలతో మరోసారి తన మార్కెట్‌ను మరింత పెంచుకున్న ఈ హీరో, ఇప్పుడు మరో సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఆ సినిమానే ’కర’. ’పోర్ తోజిల్’ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని తాజాగా సంక్రాంతి కానుకగా మేకర్స్ టైటిల్‌తో పాటు టీజర్‌ను విడుదల చేశారు. విడుదలైన టీజర్ ఒక్కసారిగా సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ధనుష్ ఇప్పటివరకు చేయని కొత్త రోల్‌లో కనిపించనున్నాడని టీజర్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మట్టి వాసనతో కూడిన కథనం, పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ధనుష్ కనిపించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. కథ, పాత్ర పరంగా ఈ సినిమా పూర్తిగా భిన్నంగా ఉండబోతోందనే సంకేతాలు టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.







# ప్రభాస్ స్పిరిట్‌కు డేట్ ఫిక్స్

## 2027 మార్చి5న విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న ’స్పిరిట్’ సినిమాపై రోజురోజుకూ అంచనాలు పెరిగిపోతున్నాయి, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో నిలుస్తుందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ విడుదల తేదీపై చిత్ర యూనిట్ క్లారిటీనిస్తూ ఒక కీలక ప్రకటన చేసింది, అందరూ ఊహించినట్లుగా సంక్రాంతికి కాకుండా, ఈ చిత్రం 2027, మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సంక్రాంతి రేసు నుండి తప్పుకున్నప్పటికీ, మార్చి 5న విడుదల కావడం వల్ల ఈ సినిమాకు లాంగ్ సమ్మర్ సీజన్ ప్లస్ పాయింట్‌గా మారనుంది, పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న ఈ సినిమా కోసం సందీప్ రెడ్డి వంగా ఒక విభిన్నమైన, రా యాక్షన్ డ్రామాను సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ తన కెరీర్లో మొదటిసారిగా ఒక సీరియస్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నారు. ప్రభాస్ సరసన తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కీలక పాత్రలో మెరవనున్నారు. ’అర్జున్ రెడ్డి’, ’యానిమల్’ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత వంగా తీస్తున్న సినిమా కావడంతో వరల్డ్ వైడ్ మార్కెట్ ఈ చిత్రంపై కన్నేసింది, అధికారిక విడుదల తేదీ వెల్లడి కావడంతో ప్రభాస్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ’సౌండ్ స్టోరీ’ టీజర్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చింది, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.